తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఏడుకొండలదేవునికి తొమ్మిదిటన్నుల పుష్పార్చన

వేడుకగా సప్తవర్ణశోభిత పుష్పయాగం

తిరుమల,నవంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:
కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి కార్తీకమాసం మంగళవారం సాయంత్రం తొమ్మిదిటన్నుల సువాసనల పుష్పాలతో పుష్పార్చన జరిగింది. శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత శ్రవణా నక్షత్రాన వెంకన్నకు పుష్పార్చన జరిపించడం పరిపాటి. ఇందులో భాగంగా సువాసనలు వెదజల్లే 14 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి,భూదేవిసమేత మలప్పస్వామికి వేదోక్తంగా పుష్పార్చన నిర్వహించారు. ఆలయంలోని సంపంగి ప్రాకారంలోని కల్యాణమండపంలో మంగళవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారికి స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. పుష్పాలకు అధిపతి అయిన పుల్లుడు అవాహన చేసి 20సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్పించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తువరకు పుష్పార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు మధుసూదన్‌యాదవ్, మారుతీప్రసాద్, శ్రీవారి ఆలయడిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, విజిఓలు బాలిరెడ్డి, గిరిధర్, ఏవిఎస్‌ఓలు సాయిగిరిధర్, శివయ్య, పారుపత్తేదార్ తులసీప్రసాద్ పాల్గొన్నారు.

కుప్పంలో కొత్తగా పోలీస్ సబ్‌డివిజన్ ఏర్పాటు

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త
నూతనంగా ఏర్పడిన కుప్పం రెవెన్యూ డివిజన్‌లో కొత్తగా పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర హోం శాఖ తరపున ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా గెజిట్‌ను సోమవారం విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కుప్పం పోలీసు సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్ కేంద్రంగా త్వరలో మారనుంది. ఇక్కడ డిఎస్పీ స్థాయి నుంచి పోలీసు విభాగం పనిచేయనుంది. కొత్తగా ఏర్పడిన కుప్పం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోకి కుప్పం, గుడుపల్లె, రామకుప్పం, శాంతిపురం మండలాలతో పాటు పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట, బైరెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్లు రానున్నాయి. ఏడు పోలీస్ స్టేషన్లతో కుప్పం పోలీస్ సబ్ డివిజన్ త్వరలోనే ప్రారంభం కానుంది. డిఎస్పీ కార్యాలయం సైతం కుప్పంలో పోలీసు అధికారులు ప్రారంభించనున్నారు. కుప్పంలో పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఒకటే ముసారా

బంగాళాఖాతంలో అల్పపీడనం తూర్పున ప్రారంభమైన వర్షాలు

శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త
తిరుపతి జిల్లాలో అల్పపీడనం ప్రభావంతో మంగళవారం కురుస్తున్న వర్షాలతో తూర్పు రైతాంగం పులికించింది. ఆలస్యంగా అయినా ఈశాన్యరుతుపవనాల వల్ల వర్షాలు మొదలవటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే గత అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం 229 మి.మిలు కాగా, ఈ ఏడాది శ్రీకాళహస్తిలో కేవలం ఇప్పటి వరకు 86 మిమీలు మాత్రమే నమోదైంది. అలాగే తొట్టంబేడు సాధారణ సగటు వర్షపాతం 224 మి.మీలు కాగా గురువారం వరకు నమోదైన వర్షపాతం 96 మి.మీలు మాత్రమే. అంటే సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదైంది.

తూర్పున చెరువుల సంఖ్య అత్యధికమే:
చిత్తూరుజిల్లాలో తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరిలలో అత్యధికంగా పంటలు పండిస్తారు. ఈ నేపథ్యంలో రబీ సీజన్‌ను పంటలపై ముందు జాగ్రత్తగా రైతులు నార్లు పోసుకొని నాట్లుకు సిద్ధంగా ఉన్నారు. నైరుతి నిష్క్రమించి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాయి. మొదటి రోజే పలకరింపుగా వాతావరణం మారింది. ఇక్కడ అక్టోబర్ నవంబర్, డిసెంబర్ మాసాల్లో వర్షాలు అత్యధికంగా కురుస్తాయి,. ఈ ప్రాంతంలో వ్యవసాయం చెరువుల మీద ఆదారపడి సాగేది. ఇటీవల కాలంలో తెలుగుగంగ పథకం వచ్చినా నీటిని చెరువులకు నింపి అక్కడ నుంచి వ్యవసాయం సాగిస్తున్నారు. సాధారణంగ ఈ ప్రాంతాల్లో 32వేల హెక్టార్లలో పంటలు పండిస్తారు. రబీ సిజన్‌లోఅత్యధికంగా వరిని పండిస్తారు. కొందరు స్వల్పకాలిక రకాల్ని, మరి కొందరు దీర్ఘకాలిక రకాల్ని పండించటం ఆనవాయితి. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు నిండే పరిస్థితి కనబడుతుంది.

విత్తనాల కోసం పరుగులు
తూర్పు మండలాల్లో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వాణిజ్యపంటలపై దృష్టిసారించి రైతులు చెరకు సాగుపై పడ్డారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు ఫ్యాక్టరీని మూసివేశారు.దాంతో రైతులు ఆర్థికంగా కోలుకోలేని స్థితి చోటు చేసుకుంది. దాంతో బ్యాంకర్లు కూడా రుణాలు ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. బ్యాంకులు ప్రభుత్వ పథకాలపై చూపుతున్న శ్రద్ద రైతాంగంపై చూపటం లేదు. ఇక ఇక్కడ ఖరీఫ్‌లో పండించిన పంటలు నెల్లూరు రకాల వరికి ధరలు పలకలేదు. ఇక సాగుచేయ టానికి నాణ్యమైన విత్తనాలు ప్రశ్నార్థకంగా మారింది.ఇక్కడ వాతావరణానికి తగ్గ విత్తనాలు దొరకటం లేదు. రైతులు మంచి రకం విత్తనాల కోసం పరుగులు తీస్తున్నారు.

కాణిపాకం దేవస్థానం భద్రత పటిష్టం

అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త
కాణిపాకం దేవస్థానం భద్రతపై పటిష్ట చర్యలు చేపట్టాలని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాస్ మంగళవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డితో కలిసి చిత్తూరు వెస్ట్ సర్కిల్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి రవిప్రకాష్ వెస్ట్ సర్కిల్ స్టేషన్ పరిధిలోని యాదమరి, తవణంపల్లి, కాణిపాకం, గుడిపాల పోలీస్ స్టేషన్ల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఐజి రవిప్రకాష్ వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులురెడ్డితో మాట్లాడుతూ వెస్ట్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధి మొత్తం అటవీ ప్రాంతంలో విస్తరించి వుండటంతో అడవి పందులు, ఏనుగు సంచారంను నిలువరించడానికి నాటు బాంబులు వినియోగించే అవకాశం వుంటుందన్నారు. నాటు బాంబులు తయారు చేయడం చట్ట విరుద్ధం కావడంతో అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు

రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేద్దాం -తిరుపతిజిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతిరూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:
ఆంధ్ర రాష్ట్రసాధన కోసం శ్రీపొట్టి శ్రీరాములు అమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణ త్యాగం చేసిన త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్రను కోరుతూ 58రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు వదిలారని, ఆయన ప్రాణత్యాగ ఫలితంగానే 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జరుపుకొంటున్నామని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని కలెక్టర్ అధ్యతన నిర్వహించారు. పోలీసు వందనం స్వీకరించిన జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలుగు తల్లి, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణా విడిపోవడం, కొత్త జిల్లాల ఏర్పాటుతో జిల్లా యంత్రాంగం మరింత కష్టపడి రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నిలపనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూళనకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, నిరంతరాయంగా అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్ళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.సి. డికె బాలాజీ, డిఆర్వో శ్రీనివాసరావు, ఆర్ డి ఓ కనకనరసారెడ్డి, అడిషనల్ ఎస్పీలు సుప్రజ, మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం

- కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:
దేశంలో మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావించిందని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆవతరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా సచివాలయ ఆవరణలో కలెక్టర్ హరినారాయణన్ జాతీయ పతాకంను ఆవిష్కరించి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సచివాలయ సమావేశభవనంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ 1952 అక్టోబర్ 19వ తేదీ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేకాంధ్ర సాధన కోసం మద్రాసులో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి 1952 డిసెంబర్ 15వ తేదీ 58 రోజుల పాటు అంకురిత దీక్ష అనంతరం ప్రాణ త్యాగం చేశారన్నారు. పొట్టి శ్రీరాములు మృతితో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంను ఏర్పాటు చేస్తున్నట్లు 1952 డిసెంబర్ 19న ప్రకటించారన్నారు. ఆ ప్రకటన అనంతరం 1953 అక్టోబర్ 1వ తేదీ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలు రాజధానిగా ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు అనంతరరం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుపై ఒత్తిడి పెరగడంతో 1956 జులై 19న పెద్ద మనుషుల ఒప్పందం మేరకు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు సులభం అయ్యిందన్నారు. ఈ క్రమంలో 1956 నవంబర్ 1వ తేదీ అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావించిందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్,కలెక్టరేట్ఎఓ కులశేఖర్,సూపరిటెండెంట్లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆగని ఏనుగుల దాడులు -రైతుల్లో ఆందోళన

రామకుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త
మండలంలోని పిఎంకె తాండా ప్రాంతంలో గత మూడు రోజులుగా పంటపొలాలపై ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మూడు ఏనుగులు రోజే రాత్రిపూట పంట పొలాలపై పడుతున్నాయి. వరి, మామిడి, రాగి, స్వీట్ కార్న్ తదితర పంటలను తిన్నంత తిని ధ్వంసం చేస్తున్నాయి. పంటలపై దాడుల అనంతరం సమీపంలోని అటవీ ప్రాంతంలోకి మకాం మార్చేస్తున్నాయి. పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివలింగ దీపార్చన

-మూడు లక్షలు దీపాలు వెలిగింపు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మూడులక్షల దీపాలతో దీపార్చన దృశ్యం

శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త
ముల్లోకాలను ఏలే లోక్వేరున్ని రకరకాల అర్చనలతో ఆరాధించడం పరిపాటి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి వాయులింగేశ్వరుని సన్నిధిలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ మూడులక్షల దీపాలతో వాయులింగేశ్వరుని కొలిచారు. లోకకళ్యాణార్థం పరమేశ్వరుని అనుగ్రహం కోసం దీపారాధన నిర్వహించినట్లు ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు తెలిపారు. స్వామి సన్నిధిలో వేదపండితుల వేదపఠనంతో సమస్తభక్తజన శ్రేయస్సును కాంక్షిస్తూ దీపార్చనను నిర్వహించినట్లు వివరించారు. ఆలయంలోని నటరాజస్వామి విగ్రహం ఎదుట విశ్రాంత ఉపాధ్యాయుడు పోలస్వామి స్వర్ణమూర్తి సహకారంతో దీపార్చనను నిర్వహించారు. శివలింగాకృతిని పుష్పాలతో ముస్తాబుచేసి స్వచ్ఛమైన నేతితో 800ప్రమిదల్లో నింపి స్వామిని ఆరాధించారు. ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు బియ్యపుమధుసూధన్‌రెడ్డి సతీమణి బియ్యపుశ్రీవాణి విచ్చేశారు. ఆమెతో పాటు ఛైర్మన్ శ్రీనివాసులు, ఆయన సతీమణి జాహ్నవిలు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు దంపతులు, పట్టణ సిఐ అంజూయాదవ్ దంపతులు హాజరయ్యారు. ఏర్పాట్లును డిప్యుటీ ఈవో కృష్ణారెడ్డి పర్యవేక్షించగా ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమునస్వామి, జయశ్యాం, కొండూరుసునీత, లక్ష్మి, రమాప్రభ, హాజరుకాగాపట్టణ ప్రముఖులు చింతామణి పాండు, శ్రీదేవి, వెంకటసుబ్బయ్య, కొండూరునరసింహరాజు(నంద), న్యాయవాది లక్ష్మిపతి, హరినాయుడు,తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు 1/11/2022

- తిరుపతి 24 డిగ్రీలు
- చిత్తూరు 25 డిగ్రీలు
- మదనపల్లి 20 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 25 డిగ్రీలు
- వెంకటగిరి 25 డిగ్రీలు
- గూడూరు 25 డిగ్రీలు

బంగారం ధరలు 1/11/2022

22 క్యారెట్స్ 1గ్రాము	రూ. 4,730
24క్యారెట్స్ 1గ్రాము	రూ.5,160

కోడిగ్రుడ్డ ధరలు 1/11/2022

కోడిగ్రుడ్డు	:రూ.6.00
1 డజను:	రూ.72.00

గోవిందా...ఎందుకీ వివక్ష!

దేవుని చెంత ఒత్తిడితో విధులు! అభద్రతలో టిటిడి వాహనాల సొసైటీ డ్రైవర్లు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:
తెలిసిన వారెవరైనా చేస్తున్న సేవలు ఎక్కడని అడిగితే దేవునిచెంత అని విశ్వాసంతో, ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే టిటిడిలోని సొసైటీ క్రింద వాహనాల డ్రైవర్లు అభద్రతలో, ఒత్తిడితో కొట్టుమిట్టాడుతూన్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. కడుపుచించుకుంటే కాళ్ళపై పడిందనే చందంగా పేదరికం, కుటుంబపోషణకు అల్లంత దూరం నుంచి వచ్చి టిటిడిలో సొసైటీ క్రింద పలు రకాలుగా వాహనాల డ్రైవర్లుగా పనిచేస్తున్న వాళ్ళు 150మందికి పైగా ఉండటం విశేషం. ఇలా డ్రైవర్లుగా ఉన్న వారంతా 35-55ఏళ్ళ మధ్య వయస్సున్న వారే. అధిక ఒత్తిడి, విశ్రాంతి, కనీస సదుపాయాలు లేని విధులు నిర్వహించాల్సి వస్తుండటం మరింత భారంగా మారిందనేది వినిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా సోమవారం ఉదయం టిటిడి లగేజీవాహనం డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న అమరేంద్రకుమార్ (45) గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోవడం విచారకరం. సొసైటీ డ్రైవర్లకు తిరుమలలో సరైన విశ్రాంతి గదులు గానీ, బాత్‌రూమ్‌లుగానీ లేకపోవడం, విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పించకపోవడం వంటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారనేది బహిరంగ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధార్మికసంస్థ టిటిడిలో పలురకాల విభాగాలు ఉన్నాయి. ఈ విభాగాల్లో కొన్ని వాహనాలు నడుస్తున్నాయి. ఇందుకు సొసైటీ కింద సేవలు అప్పగించి వారి ఆధ్వర్యంలో సేవలందుకుంటోంది. టిటిడిలో అధికారుల హోదాలో ఉన్న వారికి వాహనాల డ్రైవర్లుగా శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. తిరుమలకు వచ్చే భక్తులు తమతమ లగేజీలను కాలినడక మార్గాల్లో అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద లగేజీ కేంద్రాల్లో డిపాజిట్ చేస్తుంటారు. తిరుమలకు వాహనాల్లో వచ్చిన భక్తులు గదులు తీసుకోకుండా నేరుగా ఆలయంలోనికి ప్రవేశించే వాళ్ళు తమ లగేజీలను వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2 క్యూలైన్ల వద్ద డిపాజిట్ కేంద్రాల్లో ఇస్తుంటారు. ఇలా డిపాజిట్ అయిన లగేజీ వస్తువులను తిరుమలలోని సెంట్రల్ లగేజీ కేంద్రానికి వాహనాల ద్వారా చేరవేస్తారు. ఈవాహనాలకు తిరుమలలో నలుగురు డ్రైవర్లు సొసైటీ క్రింద విధులు నిర్వహిస్తున్నారు. ఆ తరువాత తిరుమలలో భక్తులు ఒకచోట నుంచి మరోచోటకు వెళ్ళేందుకు వీలుగా టిటిడి ఉచిత బస్సులు(ధర్మరథాలు)నడుపుతుంది. కొండపై 12వరకు ఉచిత బస్సులు నడుస్తున్నాయి. ఈ బస్సులకు రోజంతా మూడు షిఫ్టుల్లో 30మందికిపైగా డ్రైవర్లు అవసరం. వీరుకూడా సొసైటీ క్రింద పనిచేస్తున్నారు. ఇక మరికొన్ని విభాగాలైన టిటిడి అంబులెన్స్‌లు, ఆటోమొబైల్ క్లినిక్‌లు, అటవీశాఖ, ఉద్యానవన విభాగం పలురకాలుగా 150మంది వరకు సొసైటీ క్రింద డ్రైవర్లు పనిచేస్తున్నారు. వీరందరికీ కనీసం సౌకర్యాలు గానీ, ఉద్యోగభద్రత కల్పించలేదనేది విస్తుగొల్పుతోంది. ఇంకా తిరుమలలో సొసైటీ డ్రైవర్లకు సరైన విశ్రాంతి గదులు ఊసేలేదని, బాత్‌రూమ్‌లు కూడా 30మందికి ఒకటి కేటాయించారని, సౌకర్యాలు గురించి అడిగితే కడుపుకొడతారేమోనని ఆందోళనతో నెట్టుకెళుతున్నారనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగేజీ వాహనాల డ్రైవర్లు 24గంటలు విధులు నిర్వహించాల్సి వస్తుండంతో కొద్దిసమయం విశ్రాంతి కూడా వాహనాల్లోనే ఉండాల్సి వస్తోందనే వాపోతున్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రజాసంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. మంగళవారం మిట్టపల్లి పంచాయతీలో జోరువానలోను గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాఅని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పతకాల్లో తప్పక లబ్ది కలిగిస్తామన్నారు. మూడేళ్ళ పాలనలో సిఎం జగనన్న ఇచ్చిన హామీల

తోపాటుఇవ్వనిహామీలనుసైతం95శాతంఅమలు చేశారన్నారు.

ప్రజలు వైకాపాను మరింత ఆదరించాలని కోరారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బహుమతులు అందిం చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, ఎంపిపి అశ్విని మురుగేష్, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, వైస్ ఎంపిపి షౌకత్ అలీ, టెలికాం బోర్డు సభ్యుడు వెంకటేష్, ఎంఇఒ మహబూబ్ బాషా, కార్యదర్శి రేణుక, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్రష అవతరణ దినోత్సవం

రొంపిచెర్ల, నవంబరు1 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అందరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఎంపీడీఓరాజేంద్ర, సూపరింటెండెంట్ రెడ్డెప్పఆచారి, హౌసింగ్ ఏఈ యోగానంద్,ఏపీఓ బాలమురళి, కార్యదర్శులు హరిబాబు, హుసేన్, వైకాపా నాయకులు యుగంధర్‌రెడ్డి, భాస్కరరెడ్డి, సుధాకరరెడ్డి,మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాగిజావతో ఆరోగ్యం పటిష్టం

రొంపిచెర్ల, నవంబరు1 ప్రభాతవార్త

విద్యార్థులకు రాగి జావ ఇవ్వడం వల్ల ఆరోగ్యం పటిష్టంగా తయారవుతుందని ఎంఈఓ హసన్‌వలి అన్నారు. మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వహకులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటకకు చెందిన సాయి ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలలకు రాగిపిండి, బెల్లం పొడి అందుతుందని దానిని విద్యార్థులకు రాగి జావగా కాచి ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని బుధవారంరొంపిచెర్లబాలికోన్నతపాఠశాలలోప్రారంభించనున్నట్లుచెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు,లక్ష్మీదేవి,సీఆర్‌పీలు అనసూయ, కిరణ్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సదుంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ వేడుకలు

సదుం, నవంబరు 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో మంగళవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్‌కార్యా లయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అదేవిధంగా సదుం పంచాయతీ కార్యాల యం, పోలీసు స్టేషన్, తహశీల్దారుకార్యాలయం, జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్‌కళాశాల, స్థానిక వినాయక విద్యాసంస్థలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు పొట్టి శ్రీరాములు అమర్ రహే అని నినాదాలిచ్చారు. ఉపాధ్యాయులు ఆయనను గురించి విద్యార్థులకు వివరించారు.

ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లో తీసుకెళ్లాలి

- టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం

శాంతిపురం, నవంబర్ 1 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో నేతలు, కార్యకర్తలు విస్తృతంగా తీసుకెళ్లాలని కుప్పం టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో బూత్ లెవెల్ ఇన్‌చార్జ్‌లు, ఐటిడిపి బూత్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలనుంచి ఓట్లను ఎలా రాబట్టాలి అనే అంశాలపై నేతలు వివరించారు. సమావేశంలో చంద్రబాబు కార్యదర్శి మనోహర్, నేతలు విశ్వనాథ నాయుడు, జనార్థనరెడ్డి, ఉదయ్‌కుమార్, ఉయ్యాలజయరాంరెడ్డి, నాగరాజు, రమేష్, నాగరాజు, బసవరాజు, మణి, డా॥ వెంకటేష్, త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు.

పరమహంసలో ఆంధ్ర..కర్ణాటక రాష్ట్రావతరణ వేడుకలు

శాంతిపురం, నవంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక పరమహంస యోగానంద విద్యాలయలో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆజాద్‌హుసేన్ రాష్ట్రాలు ఏర్పడిన విధానం,పొట్టి శ్రీరాములు త్యాగాన్ని వివరించారు. విద్యార్థులుకవులు,వేషధారణతోఅలరించారు. కార్యక్రమంలోప్రతాప్, చలపతి, విశ్వనాథ్, పార్థివులు, సుధ, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద యువకుడికి ఎమ్మెల్సీ భరత్ ఆర్థికసాయం

రామకుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త

పోలీసు ఉద్యోగం కోసం కాకినాడలో శిక్షణ తీసుకునేందుకు తగిన ఆర్థిక స్థోమత లేని ఓ నిరుపేద యువకుడికి చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ తనవంతుగా ఆర్థికసాయం అందిం చారు. ఎమ్మెల్సీ భరత్ ఇటీవల కెంచనబళ్ల లో గడపగడపకు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన హరికృష్ణ తాను కాకినాడలో కోచింగ్ తీసుకునేందుకు తగిన సాయంచేయాలని ఎమ్మెల్సీ భరత్‌ను కోరాడు. దీంతో మంగళవారం ఎమ్మెల్సీ భరత్ హరికృష్ణకు పదివేల ఆర్థికసాయంఅందించారు. కార్యక్రమంలోనేతలురామకృష్ణారెడ్డి,చిన్నతంబి, మధు, మురుగేష్

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అమరజీవి ఆత్మార్పణతోనే భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు

- ఎమ్మెల్సీ భరత్

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త

తెలుగుభాష మాట్లాడేవారికోసం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మార్పణతోనే భాషా ప్రయుక్త రాష్ట్రంగా 1956లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినం సందర్భంగా స్థానిక క్యాంప్ కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి పూజలు చేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్రం ఏర్పాటుకు అమరజీవి చేసిన పోరాట ం మరువలేనిదన్నారు. కౌన్సిలర్ సోమశేఖర్,సలహాదారు ఆర్. శ్రీనివాసులు, వైకాపా నేతలు పాల్గొన్నారు

ఘనంగా రాష్ట్రష అవతరణ దినోత్సవ వేడుకలు

తవణంపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త:

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ఎంపీడీఓ ఎం.హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడుతూ అమరులైన పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని వుంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ శంకరయ్య, మండల వైకాపా కన్వీనర్ సిద్దంపల్లె హరిరెడ్డి, నాయకులు సరకల్లు హరిరెడ్డి, అరగొండ కిషోర్‌రెడ్డి, బాబురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐరాలలో జడ్పీ సీఈఓచే ఆకస్మిక తనిఖీలు

ఐరాల, నవంబర్ 1 ప్రభాతవార్త:

మండల కేంద్రం ఐరాలలో జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం, వారపు సంతలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు పీహెచ్‌సీలో రికార్డులను తనిఖీ చేసి పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఐరాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని తెలిపారు. అలాగే వారపుసంత స్థలాన్ని పరిశీలించి సంత నిర్వహణకు అడ్డుగా వున్న చెట్లును తొలగించి షెడ్‌ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు తయారు పంపాలని ఎంపీడీఓను ఆదేశించారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం, గ్రామ సచివాలయంలలో పలు రికార్డులను తనిఖీ చేశారు. జడ్పీ సీఈఓ వెంట స్థానిక ఎంపీడీఓ నిర్మలా దేవి, ఉపాది ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నేత ఉదయ్‌కుమార్‌చే భారీ ఎత్తున అన్నదానం

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త

శాంతిపురం మాజీ వైస్ ఎంపిపి నందిగం ఉదయ్‌కుమార్ కుప్పంలో భారీ ఎత్తున అన్నదానం చేపట్టారు. మంగళవారం తనకుమారుడి జన్మదినం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద తాత్కాలిక అన్న క్యాంటీన్ ద్వారా సుమారు ఐదువందల మందికి అన్నదానం జరిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత గోపీనాథ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు బిఎంకె రవిచంద్ర, పిఎస్ సతీష్‌కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

కుప్పంరూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంను కుప్పంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంకు తెలుగుదేశం పార్టీ నేతలు పూజలు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అవతరణకోసం అమరజీవి చేసిన పోరాటాన్ని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, వాణిజ్య విభాగం జిల్లా నేత మంజునాథ్, బిసి సెల్ రాష్ట్ర నేత కాణిపాకం వెంకటేష్, టిఎన్‌ఎస్‌ఎఫ్ మునెప్ప, అప్పు, బాలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి

- మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. మంగళ వారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భం గా స్థానిక పొట్టి శ్రీరా ములు విగ్రహానికి ఆయన పూజలు చేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడు తూ రాష్ట్రం ఏర్పాటుకోసం 56 రోజుల పాటు ఆమరణ దీక్ష చేపట్టిన అమరజీవి ఆత్మార్పణతోనే తెలుగురాష్ట్రం సిద్ధించిందన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్ర మంలో కమీషనర్ రవిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నేత పిఎస్ సతీష్ కుమార్, కౌన్సిలర్లు రంగయ్య, ఎంఆర్ సురేష్, శేఖర్, రాజా తదిత రులు పాల్గొన్నారు.

రామకుప్పం : మండల కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రప టానికి పూజలు చేశారు. కార్యక్రమం లో ఎంపిపి సుబ్రమణ్య ం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి,మండలకన్వీనర్‌బాబురెడ్డి,కోకన్వీనర్‌చంద్రారెడ్డి, ఎంపిడి ఒరాధాకృష్ణ,నేతలుచెంగారెడ్డి,కృష్ణప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

కోట ఆర్టీసీ బస్టాండ్‌లోకి చేరిన వర్షపు నీళ్లు

కోట,నవంబరు 1 ప్రభాతవార్త

బంగాళ ఖాతంలో ఏర్పడి అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల మంగళవారం కోట ఆర్టీసీ బస్టాండ్‌లోకి నీళ్లు చేరాయి.దీంతో ప్రయాణీకులు ఆర్టీసీ బస్సులు కొరకు వచ్చి ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య అనేక సంవత్సరాల నుంచి కోట ఆర్టీసీ బస్టాండులో ఉన్న ఏ ప్రజాప్రతినిధి పట్టించుకున్న పాపాన పోలేదని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. రెండు అడుగుల నీళ్లలో వచ్చి బస్సులను ఎక్కాల్సి వచ్చిందని ప్రయాణీలకు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు పంచాయతీ మురుగు మరో పక్కచేరడంతో బస్టాండు అంతా మురుగు మురుగుగా మారింది. ఇటివల తిరుపతి ఆర్టీసీ ఆర్ఎం వచ్చి ఇక్కడ వసతులను చూసే వెళ్లిన నేటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని ప్రయాణీలు ఆరోపిస్తున్నారు. ప్రయాణీకుల వద్ద ప్రభుత్వం చార్జీలు పెంచి దోచుకోవడమే కాదు కాస్తా ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం బాగు ఉండేటట్లు చూడాలని ప్రయాణీలకు కోరుతున్నారు.

92 శాతం మందికి పింఛన్ల పంపిణీ

కోట,నవంబర్ 1 ప్రభాతవార్త

కోట మండలంలో మంగళవారం ఉదయం నుంచి ఆయా గ్రామ వాలింటర్లు వైఎస్ఆర్ పింఛను కానుక పంపిణీ చేపట్టారు.మండలంలోని మంది పింఛన్లు ఉన్నారు.తొలి రోజు మందికి పంపిణీ చేశారు. 92 శాతం మేర పంపిణీ పూర్తినయినట్లు ఎంపిడివో మారెళ్లు భవాని తెలిపారు. తెల్లవారుజాము నుంచే గ్రామ వాలంటర్లు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో 7300 మంది లబ్దిదారులుఉన్నారనిఆమె తెలిపారు. జోరు వర్షం అయినప్పటికీ తమ వాలింటర్లు ఇంటి ఇంటికి వేళ్లి పింఛన్ల అందచేశారని పేర్కొన్నారు.ఈ నెల 5 వ తేది వరకు పింఛన్లు కొనసాగుతందని ఆమె చెప్పారు.

మండలాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్తాం

వాకాడు, నవంబర్ 1, ప్రభాతవార్త

ప్రభుత్వం సహకారంతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని వాకాడు సొసైటీ ఛైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం వాకాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సాధారణ సర్వసభ సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధుల, అధికారులు సహకారంతో మండల ప్రజలందరికీ మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వాకాడు స్వర్ణముఖి బ్యారేజీ కోసం మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి అహర్నిశలు కృషి చేసిన ఆ బ్యారేజీకి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి బ్యారేజీ అనే నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా అభివృద్ధి చెందారన్నారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూరానున్నవర్షాకాల సీజన్లో మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ నాగభూషణమ్మ, ఎస్ఐ రఘునాథ్, పిఆర్ ఏఈ విజయానంద దయాల్, ఆర్‌డబ్ల్యూసీ ఏఈ సురేష్, ఎంఈఓ బాబు, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర రావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచులు అనిల్ కుమార్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, వెంకటరత్నమ్మ, విజయ్ రెడ్డి, ఎంపిటిసికృష్ణారెడ్డి,హేమలతరెడ్డి, గిరి, కరుణాకర్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో కోటి సోమవారం వేడుకలు

సూళ్లూరుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త

కోటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని సూళ్లూరుపేటలోని శైవ దేవస్థానాల్లో స్వామివారికి ప్రత్యేక అలంకారాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని దీపాలు వెలిగించి పూజలు చేశారు. శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో ఛైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, అర్చకులు పెల్లేటి సునీల్‌కుమార్ శర్మ, శ్రీ అభయ కల్యాణ మహేశ్వరస్వామి దేవస్థానంలో, ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో మన్నారుపోలూరులోని సంతానేశ్వరస్వామి దేవస్థానంలోనూ, ఇతర శైవ దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

చెడు వ్యసనాలకు బానిసలై మోటార్‌సైకిళ్ల దొంగతనాలు

- తడలో నిందితుల పట్టివేత - 8 బైక్‌లు స్వాధీనం

తడ, నవంబర్ 1 ప్రభాతవార్త

చెడు వ్యసనాలకు బానిసలై అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడానికి అలవాటు పడిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో ఇటీవల జరిగిన పలు మోటార్‌సైకిళ్ల దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. మంగళవారం గూడూరు డీఎస్పీ ఎం.రాజగోపాల్‌రెడ్డి తడ పోలీస్‌స్టేషన్‌లో నిందితులను మీడియా ముందు హాజరు పరచడమే కాకుండా ఈ కేసులలో 8 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో ఒకరు తడకు చెందిన బాల నేరస్తుడు కాగా, మరో ముగ్గురు యువకులు తడ వాసులే. మోటార్ సైకిళ్లను కొనుగోలు చేసిన వ్యక్తి ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు గూడూరు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, సూళ్లూరుపేట సీఐ ఐ.వెంకటేశ్వరరెడ్డిల పర్యవేక్షణలో తడ ఎస్ఐ జె.పి.శ్రీనివాసరెడ్డి, సూళ్లూరుపేట ఎస్ఐ పి.రవిబాబు, తడ పోలీసుస్టేషన్ సిబ్బంది ఈ మోటార్‌సైకిళ్ల దొంగతనాలను ఛేదించారు. తడ రైల్వేస్టేషన్ వద్ద నిందితులను పట్టుకొని మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. వీటి విలువసుమారుఆరులక్షలరూపాయలుగాచెప్పారు.తడ, సూళ్లూరుపేటలతో పాటు తమిళనాడులోని కవర్‌పేట పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఈ మోటార్ సైకిళ్ల అపహరణలు జరిగి ఉన్నాయి. తడకు చెందిన మధునాయకర్ లోకేష్, షేక్ ఉబయుష్ అలియాస్ ఉటేష్ అలియాస్ బిలాల్, తెరపల్లి మునస్వామి అలియాస్ ప్రసాద్‌లతో పాటు మరో బాల నేరస్తుడు ఈ కేసులలో పట్టుబడినట్లు డీఎస్పీ చెప్పారు. వీరంతా 21 ఏళ్ల లోపు యువకులే కావడం విశేషం. వీరితో పాటు మోటార్‌సైకిళ్లను కొనుగోలు చేసిన సింగరా యకొండ నివాసి తన్నీరు సాయి వినీత్ అలియాస్ సాయి ఇటీవల తడలోనే నివాసం ఉంటున్నాడు. వీరందరినీ పట్టుకొని సూళ్లూరుపేట కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు. అంతర్‌రాష్ట్ర పరిధిలో ఈకేసులను ఛేదించిన తడ ఎస్ఐ జె.పి.శ్రీనివాసరెడ్డి, సూళ్లూరుపేట ఎస్ఐ పి.రవిబాబులతో పాటు తడ పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

- లబ్ధిదారులకు కమిషనర్ సూచన

నాయుడుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త

నాయుడుపేట ప్రాంతంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివా సరావు కోరా రు. ఆయన 2,24 వార్డుల గృహాల లబ్ధిదారులతో అవగాహన సమా వేశంనిర్వహించిమాట్లాడారు. ప్రభు త్వం ద్వారా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ అవుతున్నా యనితెలిపారు.ఆడబ్బులను ఇళ్ల నిర్మాణాలకు వినియోగించకుండా సొంతానికి వాడుకోవడం సమంజసం కాదన్నారు.ఒకవేళ్ల ఇళ్లు కట్టుకోలేమని భావిస్తే కాంట్రాక్టర్‌కు అప్పగించవచ్చని తెలిపారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అయినా ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టకపోతే ఆఅనుమతులురద్దవుతాయని తెలిపారు. కౌన్సిలర్లు దారా రవి, నాగార్జున తదితరులు ఉన్నారు.

నాకు న్యాయం చేయండి - రైతు ఆవేదన

ఓజిలి, అక్టోబరు 31 ప్రభాతవార్త:

ఓజిలి మండలంలోని మానమాల గ్రామానికి చెందిన మన్నూరు ప్రసాద్ అనే రైతు నాకు న్యాయం చేయాలని మొరపెట్టుకుంటున్నారు. వివరాలిలా.... అదే గ్రామానికి చెందిన ఒక భూస్వామి దగ్గర 5 ఎకరాల ఆరు సెంట్లు భూమిని అగ్రిమెంట్ ద్వారా 2011 సంవత్సరం కొనుగోలు చేసి వ్యవసాయానికి పని కాని చౌడు భూమిని సారవంతమైన మట్టిని తోలించి వ్యవసాయానికి అనుకూలంగా చేసుకుని వరిసాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని మన్నూరు ప్రసాద్ తెలియజేశారు. ఆర్‌వోఆర్ కింద కూడా ఓజిలిలో పట్టాదారు పాసు పుస్తకం చేయించుకుని క్రాప్‌లోను కింద బ్యాంకు రుణం కూడా తీసుకున్నానన్నాడు. ఇప్పుడు భూమిని వదిలేయాలంటూ నాకు భూమి అమ్మిన భూస్వామి వస్తున్నారని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు న్యాయం చేయాల్సిందిగా ప్రసాద్ మొర పెట్టుకుంటున్నాడు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- అధికారులకు కలెక్టర్ హరినారాయణన్ ఆదేశం

చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:

వర్షాలు కురుస్తుండటంతో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విధులు పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి కలెక్టర్ హరినారాయణన్ మంగళవారం పారిశుధ్యం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, మంచినీటి సరఫరా తదితరాలపై పంచాయతీ సెక్రటరీలను వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామాలను పరిశుభ్రంగా వుంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కొత్తగా మంజూరు అయిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ, డిపిఆర్‌సి షణ్ముగరామ్, ఇఓఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

బంగారుపాళ్యం, నవంబర్ 1 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవతరణకు ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములుకు మంగళవారం ఘన నివాళులు అర్పించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపిపి అమరావతమ్మ పూజ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి మాట్లాడుతూ భాషా ప్రాతిపదికగా రాష్ట్రం ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారన్నారు.

టౌన్ సర్వీసులు .. అడపారెడ్డిపల్లి బస్సు పునరుద్ధరించండి..!

విద్యార్థులు, ప్రయాణికుల సమస్యలపై స్పందించండి..! సింగిల్‌విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి డిమాండ్

చంద్రగిరి, నవంబర్ 1 ప్రభాతవార్త: చంద్రగిరి-రేణిగుంట టౌన్ సర్వీసులు, అడ పారెడ్డి పల్లి సర్వీసును పునరుద్ధరించాలంటూ నరశింగా పురం సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి డిమాం డ్ చేశారు. విద్యార్థులు, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలపై ఆర్‌టిసి అధికారులు దృష్టిసా రించి స్పందించాలంటూ ఆయన కోరారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ కరోనా విజ ృంభణతో జన జీవన శైలిలో అనేక మార్పులు చోటుచేసు కున్నట్లు ఆవేదన చెందారు. గతంలో చంద్రగిరి-రేణిగుంట 18 టౌన్ సర్వీసులు నడిచేవని గుర్తు చేశారు. అదేవిధంగాచంద్రగిరి,-శానంబట్ల-అడపారెడ్డిపల్లి మీదుగా తిరుపతికి దశాబ్దాల తరబడి రోజుకు 6-8 ట్రిప్పులు నడుస్తున్న ఒకే ఒక్క ఆర్టీ సిబసుసర్వీసునుప్రస్తుతంరోజుకురెండుట్రిప్పు లకే పరిమితం చేయ డం దారుణ మన్నారు. ఈవిష యాన్ని ఎంఎల్‌ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం తోపాటు ఆర్‌ఎంకు వివరించ డంతో అర్జీ ఇవ్వమ న్నట్లుతెలిపారు. గతంలో అడపాడ్డిపల్లి బస్సు రోజు కు 6-8 ట్రిప్పులు తిరు గుతుండటంతోరైతులుపండించిన కూరగాయ ల ను, పాలను తిరుపతికి తరలించడంలో సౌకర్య వ ంతం గా వుండదన్నారు. ప్రస్తుతం రైతులు వేకు వజామున బస్సు సర్వీసు రద్దు చేయ డంతో తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తిరుపతి-రేణిగుంట 18టౌన్ సర్వీ సులుదాదాపుగాకను మరుగైనట్లు తెలిపారు. ఇకనైనాఆర్‌టిసిఅధికారులు ఈ సమస్య లపై దృష్టి సారించాలని కోరారు.

పందులను దూరంగా తరలించాలి : కమిషనర్

నగరి, నవంబరు 1 ప్రభాతవార్త : పట్టణంలోని పందులను పది రోజుల్లోగా దూరప్రాంతాలకు తరలించాలని పట్టణంలోని పందుల యజమానులను కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆదేశించారు. పట్టణంలో పందులు అధిక సంఖ్యలో రోడ్లపై, వీధులపై సంచరిస్తూ ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నందున మంగళవారం పందుల పెంపకందారులను తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. ఇటీవల కొందరు కౌన్సిలర్లు కూడా కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించారని తెలిపారు. పెంపకందారుల నిర్లక్ష్యం వల్ల పందులు వార్డుల్లో యదేచ్ఛగా సంచరిస్తున్నాయని తెలిపారు. అందువల్ల పది రోజుల్లోగా దూర ప్రాంతాలకు పందులను తరలించాలని లేని పక్షంలో ఆ పని తామే చేస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత ఆర్థిక నష్టం కలిగిందని విచారిస్తే ఫలితం వుండదని స్పష్టం చేశారు.

4న డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

పుత్తూరు, నవంబరు 1 ప్రభాతవార్త : ఈ నెల నాల్గో తేదీన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ గుణశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పాల్గొనే ఈ మేళాలో వివిధ రంగాలకు చెందిన సుమారు 25 బహుళ జాతీయ కంపెనీలు సుమారు 2000 ఉద్యోగాలకు ప్రాంగణ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని తెలిపారు. పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారి నుంచి పిజి వరకూ అర్హతలు కలిగిన వారు ఈ మెగా మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7993502145, 9515583755, 9505601887 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

900 గ్రాముల గంజాయి స్వాధీనం

పుత్తూరు, నవంబరు 1 ప్రభాతవార్త : పట్టణంలోని కల్యాణపురం, సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్, గేట్‌పుత్తూరులోని క్యాబిన్ సర్కిల్ వద్ద దాడులు నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ వద్ద గంజాయి అమ్ముతున్న గంగినేని హేమంత్ అలియాస్ విన్ని, చలగోరి హేమాద్రి అలియాస్ బద్రిలు పట్టుకుని వారి నుంచి రూ. 10,000 వేల విలువైన 450 గ్రాముల గంజాయి, గేట్‌పుత్తూరులో విక్రయిస్తున్న ఆర్.ముత్తు, పి.జీవలను అరెస్టు చేసి వారి రూ. 10,000 వేలు విలువైన 450 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పీ తెలిపారు. సమావేశంలో సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ గౌరీశంకర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి..తహశీల్దార్

తొట్టంబేడు, నవంబర్ 1 ప్రభాతవార్త ఈశాన్యరుతుపవనాల వల్ల కురిసే వర్షాలకు మండలంలోని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సుధీర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా దళితవాడల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నారులను ఎక్కడకి పంపకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటలు ఉండే ప్రాంతాల్లో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి తమ చిన్నారులను చూసుకోవాలని తెలిపారు. విఆర్‌ఓలు కూడా వారివారి సచివాలయాల్లోనే ఉండాలన్నారు. గంగకాలువలో నీరు ఎక్కువగా ప్రవహిస్తున్నందున దుస్తులు ఉతికేందుకు ఎవ్వరు వెళ్ళవద్దని కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్‌రూంను ఏర్పాటు చేశామని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే 9491077046 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు నియామకపత్రాలు

తొట్టంబేడు, నవంబర్ 1 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్నపోస్టులనుభర్తీచేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో పోస్టులకు దరఖాస్తుచేసుకున్నవారికిఇంటర్వ్యూలుపూర్తవడంతో నియమా కం పూర్తయిన వారికి కొత్తగా పోస్టుల్లో చేరుతున్న వారికి స్థానిక వైకాపా కార్యాలయంలో ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి చేతులమీదుగా నియామకపత్రాలను అందించినట్లు సిడిపిఓ ఫర్జానా తెలిపారు. తొట్టంబేడు మండలంలో 6మందికి కొత్తగా ఉద్యోగాలు రాగా వారికినియామకపత్రాలుఅందించారన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి..డిసిహెచ్‌ఎస్

శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిసిహెచ్ ఎస్ కె.చంద్రశేఖర్‌నాయక్ సూచించారు. తొలిసారిగా శ్రీకాళహస్తిలో ఉన్న వందపడకల ఆస్పత్రిని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను వార్డుల్లో ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. వందపడకల ఆస్పత్రి ఉన్నప్పుడు ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకుని ప్రస్తుతం నిర్మిస్తున్న అదనపు భవనాలను నిర్మించి మరో 50పడకలుగా మార్చి సుమారు 150పడకల ఆస్పత్రిగా మార్చుతున్నారని మెరుగైన వైద్యసేవలకోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తోందన్నారు. సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఆరోగ్యనగదు అందు తుందా అన్న ప్రశ్నకు కొందరు వైద్యులుఆరోగ్యశ్రీనిధులుఅందడం లేదని వైద్యులు చెప్పడంతో వెంటనే వేతనాలు సీనియర్ అసిస్టెంట్‌ను హెచ్చరించారు. ఇకపై ప్రతినెలా వైద్యులకు వేతనాలతోపాటు ఆరోగ్యశ్రీనిధులకు కూడా చెల్లించాలని లేకపోతేమెమోలు జారీచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపరిండెంటెండ్ ప్రభావతి, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటసాల మధురస్మృతులు శ్లాఘనీయం

తిరుపతి,నవంబర్ 1 ప్రభాతవార్త:

ప్రముఖ సంగీత విద్వాంసులు,గాయకుడు ఘంటసాల మధురస్మృతులు మరువలేనివని, ప్రజల్లో చిరస్మరణీయమని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు పేర్కొన్నారు. ఘంటసాల విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు.

రామాయణ,భారత,భాగవత పునర్ముద్రణ

తిరుపతి,నవంబర్ 1 ప్రభాతవార్త: టిటిడిఆధ్వర్యంలోరాబోయే25సంవత్సరాలఅవసరాలనుదృష్టిలోఉంచుకునిరా మాయణ,భాగవత,భారతగ్రంథాలనుపునర్ముద్రించాలనిటిటిడినిర్ణయించింది.

సెక్యూరిటీ గార్డు కుటుంబానికి ఉపాధి కల్పించండి

తిరుపతి,నవంబర్ 1 ప్రభాతవార్త: టిటిడిలో సొసైటీ క్రింద 2012లో సెక్యూరిటీగార్డుగా విధుల్లో చేరి 2017లో తిరుమల నుంచి విధులు ముగించుకుని చంద్రగిరి శానంబట్లక వెళ్తుండగా తొండవాడ సమీపంలో రోడ్డుప్రమాదంలో గాయపడి కోమాలో ఉండి ప్రాణాలు కోల్పోయిన ఎం.కుశలవ(25) కుటుంబాన్ని టిటిడి ఆదుకోవాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మృతుని కుటుంబసభ్యులతో కలసి మంగళవారం జెఇఒ వీరబ్రహ్మంను కలసి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

7 నుండి తిరువణ్ణామలైకి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

-తిరుపతి డిపో మేనేజర్ బాలాజి వెల్లడి

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 1 ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గిరి ప్రదక్షణ చేసుకునే భక్తుల సౌకర్యార్థం ఈనెల 7వ తేదీ పౌర్ణమి సందర్భంగా తిరుపతి-తిరువణ్ణామలై మధ్య ఏపిఎస్‌ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు తిరుపతి డిపో మేనేజర్ బాలాజి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సర్వీసులు 7వ తేదీ ఉదయం 6-30 గంటలకు బయలుదేరి మార్గమధ్యంలోని కాణిపాకం,వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని మధ్యాహ్నం 2-30 గంటలకు చేరుకుంటుందన్నారు.అదేరోజు రాత్రి 10-30 గంటలకు తిరువణ్ణామలైలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 4-30 గంటలకు తిరిగి తిరుపతికి చేరుకుంటుందని అన్నారు.

దళితుల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

-నేతలకు క్రిస్టియన్ జేఏసి చైర్మన్ వై.ప్రవీణ్ పిలుపు

తిరుపతి ప్రెస్‌క్లబ్, నవంబర్ 1 ప్రభాతవార్త: ఈనెల 5వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థాని క ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో 'దళితుల ఆత్మీయ సదస్సు' నిర్వహిస్తున్నామని దళిత నాయకుడు, క్రిస్టియన్ జేఏసి చైర్మన్ డా॥యలమంచిలి ప్రవీణ్ తెలిపారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఆయన దళిత నాయకులతో కలిసి సదస్సుకు సంబం ధించిన ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం.. దళి తుల ఉన్నతికి కారణమైన వ్యక్తి,రాజ్యాంగ నిర్మాత డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం,సామాజిక విప్లవం,సాంఘిక న్యాయం,ఆర్థిక భద్రత మరియు సమానత్వం తదితర అంశాలపైన చర్చించడమన్నారు. తిరుపతి,చిత్తూరు జిల్లాల విసిపిలోని దళిత వర్గాలకు చెందిన జెడ్‌పిటిసి,ఎంపిటిసి, ఎంపిపిలు,నగర మేయర్లు,ఉపమేయర్లు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో దళిత నాయకులు ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధు, ఎంవిఎస్.మణి,కుసుమకుమారి,కుమార్,తలారి రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను పక్కదారి పట్టించడానికే మూడు రాజధానులు

-ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్ నేతలు

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 2 ప్రభాతవార్త: ప్రభుత్వంపై ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొత్తగా మూడు రాజధానుల అంశం తెరమీదకు తీసుకొచ్చాడని కాంగ్రెస్ నేత,పిసిసి డెలిగేట్ యార్లపల్లి గోపి మండిపడ్డారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తాను ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో నిండు అసెంబ్లీలో అమరావతిని రాజధానిగా అంగీకరించి,తరువాత అధికారంలోకి రాగానే విశాఖను పరిపాలనా రాజధానిగా,కర్నూలును న్యాయ రాజధానిగా,అమరావతిని శాసన రాజధానిని చేస్తాననడం మాట తప్పడం,మడమ తిప్పడం కాదా అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రకు ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. సమావేశంలో నేతలు రామచంద్రయ్య,షేక్ జావేద్,గుణశేఖర్,తదితరులు పాల్గొన్నారు

ఆక్స్‌ఫర్డ్ మోడల్ స్కూల్‌లో నేషనల్ యూనిటీ డే వేడుకలు

తిరుపతి(విద్య), అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో నేషనల్ యూనిటీ డేని ఎంతో ఉత్సాహంతో పిల్లలు, ఉపాధ్యాయులు రేణిగుంలోని పోలీస్ వారి సహకారంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూల్ వద్ద పిల్లలకు వారిలోని ఏకత్వాన్ని, నిస్వార్థాన్ని, యూనిటీని ప్రోత్సహించే విధంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ గురించి పిల్లలకు తెలిసే విధంగా ఉపాధ్యాయులు వారి ఉపన్యాసాలతో పిల్లలను ప్రోత్సహించారు. పాఠశాల హెడ్ మిస్సెస్ గౌతమి పిల్లలకు యూనిటీ గురించి వివరించారు.

న్యాయ సమీక్షకు విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేత పనుల అంశం

తిరుపతి ప్రెస్‌క్లబ్, నవంబర్ 2 ప్రభాతవార్త:

ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని చిత్తూరు,నెల్లూరు,కడప,కర్నూలు,అనంతపురం జిల్లాల పరిధిలో వ్యవసాయ విద్యుత్తు ఫీడర్లను వేరు చేయడం ద్వారా విద్యుత్ సరఫరా నష్టాల తగ్గింపు,విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి సంబంధించిన పనులకు టెండర్లను పిలవడానికి ముందుగా సంబంధిత డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్లు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం(ఆర్‌డిఎస్‌ఎస్)లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను మెరుగుపరచడం,వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు ప్రత్యేక ఫీడర్ల ఏర్పాటు,అధిక లోడ్ కలిగున్న 33 కెవి ఫీడర్ల విభజన పనులకు టెండర్లను ఆహ్వానించడం జరుగుతోందన్నారు.వీటికి సంబంధించిన పనుల్లో పారదర్శకత కోసం వినియోగదారుల నుండి సలహాలు,సూచనలు,అభ్యంతరాలను స్వీకరించేందుకు వీలుగా ఈ డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపడం జరిగిందని ఆయన వివరించారు.ఈ అంశంపై ప్రజలు,వినియోగదారులు తమ సలహాలు,సూచనలు,అభ్యంతరాలను ఈనెల 9వ తేదీ లోపు జ్యుడిషియల్‌కమిషన్‌ఈ-మెయిల్ ఐడి జడ్జ్-జెపిపిఅట్ ది రేట్ ఏపి.ఇన్ లేదా ఏపిజ్యుడిషియల్‌ప్రివ్యూఅట్ ది రేట్ జిమెయిల్.కామ్‌నకు పంపవచ్చని సిఎండి సంతోషరావు పేర్కొన్నారు.

ఇంట్లో చోరీ

నగరి, నవంబరు 1 ప్రభాతవార్త : పట్టణంలోని గోల్డెన్ సిటీలో మూసి వున్న ఇంట్లో చోరీ జరిగింది. సిఐ శ్రీని వాసంతి తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. గోల్డన్ సిటీలో నివశిస్తున్న తిరుపతి కుటుంబ సభ్యులతో కలిసి నాలుగు రోజుల క్రితం ఊరెళ్లారు. సోమవారం రాత్రి తిరిగి ఇంటికి చేరుకున్న వారు ఇంటి గ్రిల్ గేట్ తాళాలు, తలుపు పగులగొట్టి వుండడం, ఇనుప బీరువా తాళాలు తెరిచి లోపలున్న దుస్తులు చిందరవందరగా పడి వుండడాన్ని చూసి ఆందోళనకు గురయ్యారు. బీరువాలో దాచి వుంచిన 20 వేల రూపాయల నగదు, వెండి వస్తువులు చోరీకి గురైనట్టు తెలుసుకున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.

నగరిలో టిడిపి విజయం సాధించాలి

పుత్తూరు, నవంబరు 1 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో నగరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిం చాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళ వారం నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ ఆయనను మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, పార్టీ క్యాడర్ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నగరి నియోజకవర్గంలో పటిష్టమైన పార్టీ క్యాడర్ వుందని, ఎప్పటికపుడు గ్రామాల్లో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని భానుప్రకాష్ తెలిపారు.

పొట్టిశ్రీరాములు అమర్‌రహే

తిరుపతి,నవంబర్ 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని బిజెపి నాయ కులు పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర అవరతణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి బిజెపి నాయకులు నివాళులర్పించారు.

ప్రజలే నాకు సర్వస్వం - ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

రేణిగుంట, నవంబరు 1 ప్రభాతవార్త: పదవిని కట్టబెట్టిన ప్రజలే తనకు సర్వస్వమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలతో రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలోని చెంగారెడ్డిపల్లి కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఇంటింటికి తిరగడంతో ప్రజలు ఆయనను ఆప్యాయంగా ఆహ్వానించారు. ఏ గడప వెళ్లినా ప్రజలు ఆయనకు మంగళ హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ

పథకాలు ఎమ్మెల్యే వారికి వివరించారు. అంతకు ముందు ఆయన వైకాపా నేత డాక్టర్ గౌరీ సోదరుడు విజయేంద్ర మృతి చెందిన విషయం తెలుసుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో హరిబాబు, అర్బన్ సీఐ సుబ్బారెడ్డి, రేణిగుంట పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, వైస్‌ఎంపీపీ సుజాత, కరకంబాడి సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ శ్రావణి, స్థానిక వైకాపా నేతలు మురగయ్య, బత్తయ్య, బాబు,శంకరయ్య,పట్టాభిరెడ్డి,శివ, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, రేణిగుంట సర్పంచ్ నాగేషం, మండల మైనారిటీ అబ్దుల్ ఖాదీర్, వైకాపా పట్టణ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, ఇరానీ ఖాదర్, వైకాపా నేతలు రామ్మోహన్, రమేష్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

రేపటి నుంచి కల్యాణవేంకటేశ్వరుని తెప్పోత్సవాలు

నారాయణవనం, నవంబర్ 1 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనంలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని వార్షిక తెప్పోత్సవాలు ఈనెల 3వ తేది నుంచి 7వ తేది వరకు 5రోజుల పాటు జరగనుందని ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు తామరగుంట పుష్కరిణిని బాగు చేయడంతో పాటు కొత్త నీటిని కోనేరులో నింపి శుభ్రం చేసే పనిలో వున్నారు. అలాగే శుద్ధి చేసిన నీరు కోనేరులో చెడిపోకుండా వుండడం కోసం రసాయనిక పదార్థాన్ని కలిపారు. ఈనెల 3వ తేది గురువారం రాత్రి స్వామి,అమ్మవార్లు సీతారాముల సమేత లక్ష్మణమూర్తి అవతారంలో గ్రామవీధుల్లో ఊరేగడంతో పాటు తెప్పాపై మూడు చుట్టు తిరగనున్నారు. రెండవరోజు 4వతేది శుక్రవారం రాత్రి ఆండాల్ అమ్మవారి ఉత్సవం, 5,6,7వ తేదిల్లో రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుడు తెప్పపై ఊరేగనున్నారు.

ఆసుపత్రి ఓపి తనిఖీ

ఇన్‌చార్జ్ డిసిహెచ్‌ఎస్ బిఎస్‌కే నాయక్

సత్యవేడు,నవంబర్ 01 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా ఇన్‌చార్జ్ బిఎస్‌కే నాయక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ రోగులకు ఇస్తున్న ఓపీలను రెండు రాయాలంటూ సిబ్బందికి సూచించారు. ఇక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్,సర్జరీ పోస్టుల భర్తీకి త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఇక గర్భిణీ స్త్రీలను పరీక్షించి చికిత్స అందించడానికి వారానికి రెండు రోజులు పాటు, సర్జరీ వారానికి ఒకసారి వచ్చి విధులు నిర్వహించేలా డిప్యూటేషన్‌పై వైద్యులను పంపుతామన్నారు. అలాగే గల్ల పరీక్ష నిర్వహణ కొరకు త్వరలోనే టెక్నీషియన్‌ను నియమిస్తామన్నారు. అంతేకాక ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులకు భోజన ఏర్పాట్లను ఆసుపత్రి సలహాసంఘంతో చర్చించి మేలైన భోజనం అందించాలన్నారు. ఆసుపత్రికి దాతలు ఇచ్చిన ఆంబులెన్స్‌కు డ్రైవర్ నియామకంపై ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదన లేనందున ఇక్కడే పనిచేస్తున్న వాచ్‌మెన్ వెంకటేశులకు డ్రైవర్ బాధ్యత అప్పగించడానికి తగిన ప్రతిపాదనలు పంపితే కమీషనర్ గారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యాసాగర్, సురేష్, చంద్రన్, రమాప్రియ, ప్రతిభాచౌదరి, సురేఖ, ఆసుపత్రి సలహాసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జిసి రాష్ట్ర డైరెక్టర్‌చే విశ్వం సైనిక్, మిలటరీ స్కూల్స్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

తిరుపతి (విద్య), నవంబర్ 1, ప్రభాతవార్త

తిరుపతిలోని వరదరాజ నగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ లో సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ 2023 ప్రవేశ పరీక్షకు స్టడీ మెటీరియల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కార్ప్స్ డైరెక్టర్ స్రవంతి, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ సిఈవో ఎ.నారాయణ రెడ్డి, విశ్వం విద్యాసంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, అప్పుస్మా నాయకులు రాం మోహన్‌రెడ్డి చేతులు మీదు గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విశ్వం విద్యా సంస్థల యాజ మాన్యం విద్యార్థులకు స్కూల్ సిలబస్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తు ఉత్తమ ఫలితాలను సాధిస్తునందుకు అభినందించారు. ఈ సందర్భంగా డా. ఎన్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 2023 జనవరి 8న జరిగే సైనిక్ ఎంట్రన్స్ టెస్ట్‌తో పాటు మిలిటరీ స్కూల్స్, ఆర్ఐఎంసి వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించడానికి, ఉత్తమ ర్యాంకులు సాధించడానికి ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

పొట్టి శ్రీరాములు త్యాగఫలమే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం

తిరుపతి (క్రీడా), నవంబర్ 1, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం తెలుగు వారందరికీ ప్రత్యేక రా

గెలుపే లక్ష్యంగా పని చేయండి : బిజెపి పిలుపు

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : తిరుపతి జిల్లాలో బిజెపి ఎంఎల్సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిని గెలిపించుకోవాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సోమూ వీర్రాజు పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో బిజెపి కార్యకర్తల సమీక్షా సమావేశంను నిర్వహించారు. రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. పట్టణ అధ్యక్షుడు కాసరం రమేష్ పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమూ వీర్రాజు, రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ దేవాదాయశాఖ మంత్రి పైడికొండ మాణిక్యాలరావు 62వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాణిక్యాల రావు పార్టీ కోసం చేసిన త్యాగాలను, అందించిన సేవలను, పార్టీ విజయానికి చేసిన కృషిని ప్రశంసించారు.తరువాత ఎంఎల్సి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిని పరిచయం చేస్తూ గతంలో కూడా ఉత్తర భారతంలో బిజెపి ఎంఎల్సి అభ్యర్థిని గెలిపించుకున్నామన్నారు.ఇప్పటి వరకు బిజెపి నమోదు చేసిన ఓటర్ల నమోదును వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మరో 5 రోజులు ఉందని యుద్ధ ప్రాతిపదికపై నమోదును చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బిజెపికి మంచి మద్దతు ఉందన్నారు. ప్రతి ఒక్కరు నేడు జరుగుతున్న ఆరాచక పాలనకు సంబంధించి బిజెపి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వివరించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు సూర్యనారాయణరాజు, బిట్ర వెంకటశివ నారాయణ, కండ్రిగ ఉమ, చిలకా రంగయ్య, నరేంద్రరెడ్డి, నియోజకవర్గ బిజెపి నాయకులు వజ్రం కిషోర్, సొట్ట సుకుమార్,గరికపాటి రమేష్, బీడి బాలాజి, బొబ్బిలిరెడ్డి, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బి.చంద్రప్ప, కుప్పా ప్రసాద్, వేడాం కృష్ణయ్య, ప్రజ్ఞశ్రీ, ఉమాసింగ్, పద్మజావాణి, అక్కూర్తి నాగరాజు,బ బాలగురవయ్య యాదవ్, ధర్మయ్య యాదవ్, ఎల్.చంద్రశేఖర్‌రెడ్డి, కన్నా వెంకటేశ్వర్లు చియ్యవరం వెంకటేశ్వర్లు, ఎల్,గోపాల్, గొట్టిపూడి మునిరాజ, ఆవుల రాజశేఖర్‌రెడ్డి, యతీంద్రరెడ్డి, కొండేటి గోపాల్, కిరణ్‌మణి, కోనేటి అయ్యప్ప, యువమోర్చా బొక్కసం యుగంధర్,హరి, భరత్, సాయి,రవి,చందూరాయల్,ఢిల్లి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : ఎమ్మెల్యే

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 1 ప్రభాతవార్త : తిరుపతి నగరం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ కౌన్సిల్ సమావేశం మేయర్ డా. శిరీషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి పాల్గొన్నారు. కమిషనర్ అనుపమ అంజలి అజెండాను ప్రవేశ పెట్టగా, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు కౌన్సిల్ అజెండాలోని అంశాలుపై చర్చించారు. తొలుత ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి అంతరి సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు. తిరుపతి కార్పొరేషన్ కౌన్సిల్ సభ్యులు ముందు చూపుతో ప్రజాభివృద్ధికి మాస్టర్ ప్లాన రోడ్లను పూర్తి చేసేందుకు పూనుకోవడం అభినందనీయమన్నారు. ప్రీ లెప్చల వలన ప్రయోజనాన్ని గుర్తించి సోమవారం టిటిడి ఈవోతో మాట్లాడడం జరిగిందని, కొర్టుకు వెళ్లే చోట, అదే విధంగా మ్యూజిక్ కళాశాల వద్ద ప్రీ లెప్చలకు ఈవో స్పందిస్తూ తమ స్థలాలను అభివృద్ధికి ఇస్తామన్నారని అన్నారన్నారు. అదే విధంగా తిరుపతి గంగమ్మ ఆలయంలో మార్బల్స్, టైల్స్ వేసేందుకు 2 కోట్లు ఇచ్చేందుకు టిటిడి ఇఓ హామీ ఇచ్చారని చెప్పడంతో మేయర్ శిరీష స్పందిస్తూ కౌన్సిల్ సభ్యులు అందరి తరపున ఎమ్మెల్యే భూమనకు, టిటిడి ఈవో ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. గాంధీ విగ్రహం నుండి తుడా సర్కిల్ వరకు ప్రతిపాదిత రోడ్డును అత్యవసరంగా చేపట్టాలని ఎమ్మెల్యే భూమన సూచించగా కమిషనర్ అనుపమ అంజలి స్పందిస్తూ పనులను వేగవంతం చేస్తామన్నారు. కౌన్సిల్ సమావేశంలో మేయర్ శిరీష మాట్లాడుతూ అభివృద్ధికి సూచనలు ఇస్తూ, టిటిడి వారి సహకారాన్ని ముందుండి ఇప్పిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి ప్రజలకు చాలా సౌకర్యవంతం అవుతూ నగరాభివృద్ధి చెందుతుందన్నారు. తిరుపతి ప్రజలు తమ పై వుంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజా సంక్షేమానికి తామంత కృషి చేస్తామన్నారు. కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసేందుకు నిరంతరం అధికారుల పర్యవేక్షణలోకార్పొరేటర్లతో కలిసి కమిటీలను వేసి పనులను వేగవంతం చేస్తామన్నారు. అలాగే డిప్యూటి మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూటిటిడి నుంచి రావాల్సిన 17 ఆస్తులకు సంబంధించి 9 కోట్ల రూపాయిలు బకాయిలను కార్పొరేషన్‌కి ఇప్పించడంతో పాటు ప్రతి సంవత్సరం 55 లక్షలు నగర పాలక సంస్థకు వస్తుందని దాదాపు టిటిడి నుంచి 4 కోట్లు పన్నుల రూపంలో మున్సిపల్ కార్పొరేషన్‌కి వస్తుందన్నారు. వెస్ట్ రైల్వే స్టేషన్ ముందు ఏర్పాటు అయ్యే కొత్త రోడ్డు ప్రజలకు ఉపయోగపడుతుందని భూమన

అభినయ్ రెడ్డి తెలిపారు. గాంధీ విగ్రహం నుంచి గురవారెడ్డి ఇంటి వరకు 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్, అక్కడి నుంచి తుడా సర్కిల్ వరకు ప్రతిపాదిత 40 అడుగుల రోడ్ వేసేందుకు కౌన్సిల్ సమావేశం ఆమోదించడం జరిగిందన్నారు. అలాగే గొల్లవాని గుంట నుండి వెలుతూ అంకురా ఆసుపత్రి రోడ్డులో కలిసే రోడ్డును వేయాలని, అంకురా హాస్పిటల్ రోడ్డు నుంచి సిపిఆర్ అపార్ట్‌మెంట్ వరకు బిటి రోడ్, సెంట్రల్ డివైడర్ ఏర్పాటు కోసం 1 కోటి 67 లక్షలతో పనులు చేపట్టేందుకు ఆమోదించామన్నారు. అలాగే టిటిడి వారు 396 ఆస్తులకు ఆస్తి పన్ను చెలిసలస్తున్నారని, సేవా కార్యక్రమాలు విద్యాభ్యాసం, విద్యార్థులకు హాస్టల్ వసతి, ఆసుపత్రుల నిర్వహిస్తున్న 52 బిల్డింగులకు ఆస్తి పన్ను మినహాయింపు కోరడంతో నగర పాలక సంస్థ పరిశీలించి 31 బిల్డింగులకు 1955 సెక్షన్ 202(బి) ప్రకారం ఆస్తిపన్ను మినహాయింపు ఇస్తూ కౌన్సిల్ తీర్మానించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, సెక్రటరి రాధిక, రెవెన్యూ అధికారులు లోకేష్ వర్మ, సేతుమాధవ్, మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డా. హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

తిరుపతిరూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆదేశించారు. బంగాళఖాతంలో వాతావరణ మార్పులు జరిగితే అప్రమత్తత అవసరమని, ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి., జె.సి.లు అన్ని డివిజన్, మండల స్థాయి అధికారులతో సంయుక్తంగా వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి, పలు సూచనలు చేసారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం భారీ వర్షాలతో జరిగిన ప్రమాదాలను, నష్టాలను గుర్తించి, ఆ మేరకు ముందస్తులు చర్యలుగా అప్రమత్తంగా ఉండి, నష్ట నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్.డి.ఓ.లు తమ పరిధిలోని మండల అధికారులతో తరచూ అందుబాటులో ఉండి, ఎప్పటికప్పుడు సూచనలు అందించాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు, తహశీల్దార్లు సంయుక్తంగా పర్యటించి, వర్షాల వల్ల ప్రమాదస్థాయి బ్రిడ్జిలు, కజ్ వే లు వంటివి గుర్తించాలని, మునిసిపల్, జిల్లా పంచాయతీరాజ్, ఎంపిడిఓలు అన్ని చోట్ల అధిక ప్రాధాన్యతగా మురికి కాల్వలను శుభ్రపరిచి, బ్లీచింగ్ అందుబాటులో ఉంచుకుని, అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు సరిచేసుకునే విధంగా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. 108, 104లు అప్రమత్తం అవసరమన్నారు. సముద్రతీర ప్రాంత మండలాలు వేటకు వెళ్ళే మత్స్యకారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం, లోతట్టు ప్రాంతాలవారికి పరిస్థితిని అంఛనా వేసి ముందుగానే శిబిరాల ఏర్పాటు, భోజన, వసతి, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. జె.సి. డికె.బాలాజీ మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో కమ్యూనికేషన్ దెబ్బతినకుండా అన్ని సెల్ టవర్స్ కంపెనీలతో మాట్లాడి, టవర్స్ వద్ద ఉన్న జనరేటర్లలో డీజల్ పూర్తి స్థాయిలో నింపాలని ఆదేశాలు జారీ చేసామని, ఆ మేరకు మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. సెల్‌ఫోన్స్ సమస్యలు తలెత్తకుండా అధికారులు పవర్ బ్యాంకు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రేషన్ షాపులలో అవసరమైన బియ్యం నిల్వ ఉండేలా నేటి సాయంత్రంలోపు జిల్లా పౌర సరఫరాల అధికారి చర్యలు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫెరెన్స్‌లో డిఆర్వో శ్రీనివాసరావు, జిల్లా అధికారులు కలెక్టరేట్ నుండి పాల్గొనగా, ఆర్డీఓలు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు ఆయా మండలాలు నుండి పాల్గొన్నారు.

జాతీయ కుష్టు నివారణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

తిరుపతిరూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త: జాతీయ కుష్టు నివారణ ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఆదేశించారు. ఈనెల 15 నుండి డిసెంబర్ 5వరకు ఇంటింటి కుష్టు నివారణ సర్వే చేయాలన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎన్.ఎల్.ఈ.పి. జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మెన్, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.ఎల్.ఈ.పి. కార్యక్రమం కోవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు ఆగిన విషయం తెల్సిందే అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 15 నుండి డిసెంబర్ 5వరకు సచివాలయ వాలంటీర్ల సహకారంతో ఆశా వర్కర్లు, అంగనవాడీలు, ఏ.ఎన్.ఎం.లు, డాక్టర్లు పకడ్బందీగా ప్రతి ఇంటి సర్వే ప్రణాళికబద్ధంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టి.బి.అధికారిణి అరుణ సులోచనదేవి, డి.ఎల్.డి.ఓ సుశీలాదేవి, జిల్లా ఎస్.సి. వెల్ఫెర్ అధికారి చెన్నయ్య, డి.ఐ.ఓ శాంతకుమారి, ఐ.సి.డి.ఎస్. సూపరింటెండెంట్ రోహిణి, డెర్మటాలజిస్టు కిరణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు నగలంటూ మోసం-ముగ్గురు అరెస్టు

తొట్టంబేడు, నవంబర్ 1 ప్రభాతవార్త : బంగారు నగలను తమ వద్ద తక్కువధరకే అమ్ముతామని నమ్మించి మోసం చేసిన ఓముఠాను అరెస్టుచేసినట్లు తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. కర్నాటకు చెందిన సుదీప్(19), చౌడేపల్లి మండలం బోయకొండకు చెందిన యాకోబ్ (19), నత్తయ్య(26)లు కలసి గిల్టునగలును బంగారు నగలు అని వ్యాపారం చేస్తుంటారు. ఈనేపథ్యంలో ఆటోలో ఈముగ్గురితో పాటు యుగంధర్ అనే వ్యక్తికి పరిచయం అయ్యారు. దీంతో తమ వద్ద తక్కువ ధరకే నగలు అమ్ముతామని ఎవరైనా ఉంటే చెప్పమని అతని వద్ద పోన్‌నంబర్ తీసుకుంటాడు. దీంతో ముగ్గురు కలసి యుగంధర్‌కు పోన్‌చేయడంతో యుగంధర్ నాగలాపురంకు చెందిన సతీష్‌కు చెబుతాడు. దీంతో మంగళవారం తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న వీరి ముగ్గరి నుంచి 500గ్రాములు బంగారాన్ని రూ.2లక్షలు నగదు ఇచ్చి తీసుకుంటాడు. అయితే నగలు గిల్టునగలని తెలుసుకోవడంతో వెంటనే తొట్టంబేడు పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. దీంతో ఎస్ఐ రాఘవేంద్ర తమ సిబ్బందితో వారికోసం వెదుకుతుండగా చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామం వద్ద ముగ్గురిని అరెస్టుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అంతర్జాతీయ సదస్సులో పరిశ్రమలు పాల్గొనాలి : సదానంద గోష్

శ్రీసిటీ, నవంబర్ 1 ప్రభాతవార్త: ఇంటర్నేషనల్ సొసైటీ పర్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎయర్ అండ్ వాటర్ సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ సదానంద గోష్ నేతృత్వంలో 12వ అంతర్జాతీయ సస్టయనబుల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సదస్సు కార్యాచరణ కమిటీకి చెందిన 8 మంది సభ్యుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వారికి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రగతి, పచ్చదనం, పరిశుభ్రతతో పాటు 'వర్క్-లివ్-లెర్న్-ప్లే' ససూత్రంపై నిర్మించబడి 28 విభిన్న దేశాలకు చెందిన 200పైగా కంపెనీలతో, 50 వేల మందికి పైగా ఉద్యోగులతో మేక్ పర్ ది వరల్డ్‌గా అభివృద్ధి చెందుతూ సుస్థిర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను శ్రీసిటీ ఎలా నెలకొల్పిందో వివరించారు. శ్రీసిటీ క్రియాశీల సుస్థిరత కార్యక్రమాలను ప్రశంసించన ప్రొ. ఘోష్, 'గ్రీన్ సిటీగా శ్రీసిటీని తీర్చిదిద్దడంలో యాజమాన్య కృషిని అభినందించారు. అనంతరం బృంద సభ్యులు శ్రీసిటీ పరిశ్రమల సీనియర్ మేనేజర్‌లతో సమావేశమై పరస్పరం చర్చించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సదానంద గోష్ మాట్లాడుతూ ఐ.ఎస్.డబ్ల్యూ. డబ్ల్యూ.ఏ.డబ్ల్యూ కార్యకలాపాల గురించి, అంతర్జాతీయ సదస్సు ఉద్దేశ్యాల గురించి వివరించారు. సదస్సులో పాల్గొనవలసిందిగా వారిని ఆహ్వానించారు. సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ పాలసీ, వినూత్న ఆవిష్కరణలు, అమలుకు సంబందించిన పలు అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారని చెప్పారు. స్పాన్సర్‌షిప్ ద్వారా కూడా నిర్వాహకులకు మద్దతు ఇవ్వాలని పరిశ్రమల ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు. తమ పరిసరాలలో పచ్చదనం పెంపొందించడానికి పరిశ్రమలు చేపడుతున్న కొన్ని ఉత్తమ పద్ధతులను తెలియ చేయాలని వారిని కోరారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి శశికళ, తిరుపతి శ్రీవెంకటేశ్వరా విశ్వవిద్యాలయం డీన్ (రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) ప్రొఫెసర్ విజయ భాస్కర్ రావు, రూసా వంశీ, తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్ సూపరింటెండెంట్ రవి, స్వచ్ఛ ఏపీ కార్పోరేషన్ మాజీ చైర్ పర్సన్ డా. సిఎల్ వెంకట్‌రావు సమావేశంలో పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ళలో మెరుగైన వసతులు : కలెక్టర్

చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త: సాంఘీక సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం కలెక్టర్ హరి నారాయణన్ సాంఘీక సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాంఘీక సంక్షేమ హాస్టళ్లు 57, బిసీ వెల్ఫేర్ హాస్టళ్ళు 16 వున్నాయని ఇంజనీరింగ్ శాఖ అధికారులు హాస్టళ్ళలో నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టాల్సిన పనులను ఇప్పటికే గుర్తించి అంచనాలు రూపొందిస్తున్నారన్నారు. హాస్టళ్ళలో విద్యార్థులకు చక్కటి వసతితో పాటు ఆహ్లాదకర వాతావరణం వుండేలా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో 6 వేల మందికి పైగా విద్యార్థులు వుంటున్నారని వీరికి అన్ని సౌకర్యాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. గిరిజన సంక్షేమ అధికారి మూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఆరు ఎస్టీ హాస్టళ్ళు వున్నాయని వీటిలో నాలుగు హాస్టళ్ళలో పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని మరో రెండు హాస్టళ్ళలో పనులు చేపట్టడానికి అంచనాలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. అలాగే మైనార్టీలకు సంబంధించి జిల్లాలో 57 షాదీ ఖానాలు వున్నాయని, ఉర్దూ అకాడెమీ ద్వారా పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మైనార్టీ కార్పొరేషన్ ఇడి చిన్నారెడ్డి కలెక్టర్‌కు వివరించారు. జిల్లా బిసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు జిల్లాలో బిసీ విద్యార్థులకు రెండు గురుకుల పాఠశాలలు నడుస్తున్నాయని, సదుంలోని గురుకుల పాఠశాలలో ప్రస్తుతం నాడు-నేడు పనులు చేపట్టినట్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, సాంఘీక సంక్షేమశాఖ డిడి రబ్బానీ భాషా, జిల్లా కో-ఆర్డినేటర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

అక్సోరా పరిశ్రమలో కాలుష్యనియంత్రణ శాస్త్రవేత్త తనిఖీ

-వ్యర్థాలపై గ్రామస్తుల పిర్యాదు

తొట్టంబేడు, నవంబర్ 1 ప్రభాతవార్త : అక్సోరా పరిశ్రమలో మంగళవారం కాలుష్యనియంత్రణ మండలి అధికారులు తనిఖీలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డికి పరిశ్రమపై పిర్యాదురావడంతో ఆయన స్పందించి కాలుష్యనియంత్రణ మండలిని పరిశీలించమని ఆదేశించినట్లు సమాచారం. దీంతో కాలుష్యనియంత్రణ మండలి బోర్డు శాస్త్రవేత్త సుధాకర్ విచ్చేశారు. ఇదే సమయంలో ఎపిఐఐసి సర్వేయర్ సతీష్, మానవాధికార్ సమాజిక్ మంచ్ ప్రాజెక్టు మేనేజర్ మహేశ్వర్‌సింగ్‌లు విచ్చేశారు. దీంతోగ్రామస్తులు విషయం తెలుసుకుని వారితో కూడా మాట్లాడారు. అక్సోరా పరిశ్రమ నుంచి వస్తున్న వ్యవర్థాల వల్ల మూగజీవాలైన పశువులుతోపాటు మనుషులకు హాని కలుగుతోందని తెలిపారు. ఈనేపథ్యంలో పరిశ్రమ సమీపంలో నల్లగా మారిన బీడుభూములను కాలుష్య నియంత్రణమండలి శాస్త్రవేత్త సుధాకర్‌కు చూపించారు. ఈపరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థాల వల్ల ఇటు ప్రజలతో పాటు మూగజీవాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ఏడాది 28వ తేదీ జనవరిలో పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యవర్థాలు గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కడ పడితేఅక్కడ తీసుకెళ్ళి పడేస్తున్నారని పరిశ్రమ యాజమాన్యానికి సంబందిత పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ద్వారా పరిశ్రమ యాజమాన్యానికి నోటీసులు పంపినవిషయం తెలిసిందే. ఈవిషయమై యాజమాన్యం స్పందించక పోవడంతో ఈఏడాది జూన్ 3వ తేదీన ప్రజల నుంచి వచ్చిన పిర్యాదుల మేరకు తిరిగిన కంపెనీ యాజమాన్యంకు నోటీసులు పంపడంతో స్పందించకపోవడంతో కాలుష్యనియంత్రణ మండలి బోర్డుకు ఫిర్యాదుచేశారు. గ్రామాల్లో పరిశ్రమలు వస్తే అభివృద్ధి చెందుతాయని అనుకున్నామే కానీ ఇలా ఇబ్బందులు కలిగే పరిశ్రమలు మాకొద్దని గ్రామస్తులు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు.

భారీవర్షంతో నీట మునిగిన పంటపొలాలు!

నాయుడుపేట రూరల్, నవంబరు 1 ప్రభాతవార్త ; బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నాయుడుపేట మండలంలో మంగళవారం ఎడతెరిపిలేని భారీవర్షం కురవడంతో పంటపొలాలు నీటమునిగాయి. స్వర్ణముఖి, మామిడికాలువలో కొంతమేర వరదనీరు ప్రబహిస్తుంది.ఉదయ ం నుండి సాయంత్రం వరకు ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో ప్రజలు ఇంటినుండి బయటకురాలేక అవస్థలు పడాల్సి వచ్చింది.గ్రామాల్లో ఉన్న చెరువులకు వరదనీరు వచ్చి చేరుతుంది.గ్రామాల్లో వీదులు,రోడ్లు బురధమయంగా మారాయి.వర్షంతో ప్రజలు,ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.కాలువల్లో,గుంటల్లో వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుంది.రైతులు కురుస్తున్న వర్షాలకు వరినాట్లు వేసేందుకు పంటపొలాలను దుఖిచేసి సర ్వం సిద్ధం చేస్తున్నారు.

సూళ్లూరుపేటలో ఎడతెరిపి లేని వర్షం

సూళ్లూరుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సూళ్లూరుపేటలో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో పట్టణంలోని చిన్నపాటి డ్రైనేజి వ్యవస్థ ఉన్న ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపై మోకాటిలోతులో ప్రవహిస్తున్నాయి. సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. మరోవైపు రైతులు మాత్రం నెర్రికాలువ, కాళంగినదికి నీరు వస్తే పంటలు పండించుకోవచ్చని సంతోషంగా ఉన్నారు.

రాష్ట్రస్థాయి గ్రాప్లింగ్, రెజ్లింగ్ ఓవరాల్ ఛాంపియన్ షిప్

తిరుపతి (విద్య), నవంబర్ 1 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా రేణిగుంట మండలం బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రెండవ రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్, రెజ్లింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. 8 స్వర్ణ పతకాలు, 11 రజిత పతకాలు, 10 కాంస్య పతకాలు సాధించి మొత్తం ఛాంపి యన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. వీరిలో జాతీయ స్థాయికి 15 మంది ఎంపికయ్యారు. నవంబర్ నెలలో ఉత్తర ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలకు కోచ్‌గా వ్యవరించిన సాయి సుమతిని, విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్. భువనేశ్వరి దేవి, అధ్యాపకులు, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని అభినందించారు.

పైలట్ ప్రాజెక్టుగా మాట-మంతి కార్యక్రమం

శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త : మంగళ గిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో జరిగిన మాటా మంతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అనిత మాట్లాడుతూ మహిళా కమిటీలు రాష్ట్రంలో మహిళలపై జరిగే అఘాయిత్యాలపై పోరాటం చేసే తీరును పెద్దలు చంద్రబాబునాయుడు మరియు లోకేష్‌లు, అచ్చెమ నాయుడు ప్రశంసించారన్నారు. రాష్ట్రంలోని 25 పార్లమెంట్లలో, 25 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా మాటా మంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో భాగంగా తిరుపతి పార్లమెంటు పరిధిలో వెంకటగిరి నియోజకవర్గాన్ని చక్రాల ఉష ఎంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శులు డాక్టర్ వరలక్ష్మి, గూండాల లీలావతి, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపాష్టమి ఆకాశ దీపం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం గోపాష్టమి సందర్భంగా కార్తీక దీపం ఆవిష్కరణ కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఆలయ ఆవరణలోని కోట మండపం సమీపంలో ఆకాశదీపం కార్యక